# ముందు జాగ్రత్త

మనోసంద్రంలో చెలరేగుతున్న ఆలోచనా కెరటాలు అంతులేని వింత బాధను కలిగిస్తుంటే దిగులుగా కూర్చున్నాడు సుబ్బులు. ఎవరితో చెప్పుకున్నా హేళన చేస్తారన్న భయమో, అవమానిస్తారన్న అనుమానమో కానీ ఎవరికీ చెప్పకుండా తనలో తానే కుమిలిపోసాగాడు.

తన దురదృష్టాన్ని నెమరేస్తూ గతాన్ని తల్చుకుంటూ ఒక్కసారి చూస్తే చాలు ఇట్టే నేర్చేసుకుంటుంది. కృషి, పట్టుదల గల అమ్మాయి ఎంతో చురుకైన పిల్ల అంటే రెండేళ్ళ క్రితమే పెళ్లి చేసుకున్నాడు మల్లికని తన అదృష్టానికి మురిసిపోతూ.

అదృష్టం మాట దేవుడెరుగు. కానీ ఆలోచనలు మాత్రం ఒకదానికొకటి పోటీ పడుతూ మనసును కలగాపులగం చేస్తున్నాయి పాపం. ఉన్నట్టుండి మెరుపు లాంటి ఆలోచన తట్టింది సుబ్బులికి.

వెంటనే తన ఆలోచనని ఆచరణలో పెట్టాడు.

★★★

ఎప్పుడు చూసినా దిగులుగా ఉండే సుబ్బులు ఆనందంతో వెర్రి గంతులు వేయడం ఈ రోజు అందరికీ వింతగానూ, కొత్తగానూ అన్పించసాగింది.

రాయుడు మాత్రం కారణమేంటో వెంటనే కనుక్కోవాలనే ఆరాటంతో అడుగు ముందుకు వేశాడు.

★★★

''ఏమిటి సుబ్బులు విశేషం? ఇవాళ హుషారుగా కన్పిస్తున్నావేయ్?'' పల్లికిలిస్తూ భుజం తట్టాడు రాయుడు.


''ఏడాది తర్వాత మా ఆవిడ మళ్లీ మా ఇంటికొస్తుంటే ఆ మాత్రం సంబరం వేయదా ఏమిటి?'' అన్నాడు బుంగ మూతి చుడుతూ అమాయకంగా సుబ్బులు.

''ఆ... ఈ రోజైనా తిరిగొస్తుందని గ్యారంటీ ఏమిటి?'' సందేహంగా అడిగాడు రాయుడు.

సుబ్బులు.

''అదిసరే. మరలా తిరిగి వెళితే ఏం చేస్తావయ్యా మొగడా?'' రెట్టించాడు రాయుడు.

''అందుకేగా ఈ భారీ ఏర్పాటు'' అంటూ తన వాకిలి చుట్టూ కొత్తగా కట్టిన కాంపౌండ్‌వాల్‌కేసి చూపిస్తూ తాపీగా




''ఏమిటి? మీ ఆవిడ పుట్టింటికెళ్లి ఏడాదయిందా?'' ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు రాయుడు.

''పుట్టింటికి కాదయ్యా బాబూ! పోయిన సంక్రాంతి పెద్ద ముగ్గు వేస్తూ ఇంటి నుండి పోయిన మా ఆవిడ మళ్లీ ఈరోజు తిరిగొస్తుంది'' అన్నాడు మరింత హుషారుగా.

''మల్లికా! నీకు ఇష్టమైన రంగులు, ముగ్గు కావాల్సినంత కొని పెట్టాను. ఎక్కడున్నా సంక్రాంతిరోజు మన ఇంటికి రాగలవు

ఇట్లు

నీకై ఎదురుచూసే సుబ్బులు''

అని పేపరులో ప్రకటనిచ్చాలే'' నిశ్చింతగా సమాధానమిచ్చాడు

సమాధానమిచ్చాడు సుబ్బులు.

'ముందు జాగ్రత్త'గా సుబ్బులు చేసిన పనికి మరోసారి ఖంగుతిన్నాడు రాయుడు.

**-సుజాత**

(కరీంనగర్)★

★

